ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

తిరుపతి
నెల్లూరు

శుక్రవారం ఫిబ్రవరి 9 2024 పేజీలు : 8

# డా॥ వి.పెంచలయ్య వైసీపీలో చేరిక

**రాము-గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కందుకూరుకి చెందిన డాక్టర్ వి.పెంచలయ్య వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇవాళ శాసనసభలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ సమక్షంలో పెంచలయ్యతో పాటు ఆయన ఇద్దరు కుమార్తెలు వి.అరవింద, డాక్టర్ వి.ఐశ్వర్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



పెంచలయ్యను పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన సీఎం

# సమర్థవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలి

- ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష
- ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి : కలెక్టర్
- పొరపాటు జరగక ముందే జాగ్రత్త ముఖ్యం
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి
- ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్థవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొరపాటు జరిగిన తర్వాత సరిదిద్దుకోవడం కంటే ముందుగానే పూర్తిగా అర్థం చేసుకొని పొరపాట్లను జరగకుండా చూడడమే ఎన్నికల పోలింగ్ విధుల్లో అతి ప్రధానమైన బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా లోటుపాట్లు లేకుండా పోలింగ్ విధులకు సిద్ధం కావాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఈవీఎంల సీలింగ్ నుంచి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని, వీటిని

......మిగతా 4లో

## తిరుమలలో అపచారం...!

# శ్రీవారి ఆలయంపై ... విమానం చక్కర్లు!

- పదే పదే అదే తప్పు..
- ఆలయానికి దగ్గరగా విమానం చక్కర్లు..!
- ఇటీవల కాలంలో తరచుగా ఘటనలు!!!
- నిఘా వైఫల్యం..భక్తుల ఆందోళన...!
- ఆగమశాస్త్ర నిబంధనలు ఉల్లంఘన.!!!!

*తిరుమలలో మరోసారి ఆగమశాస్త్ర నిబంధనల ఉల్లంఘన జరిగింది. శ్రీవారి ఆలయం మీదుగా తరుచూ విమానాలు ఎగురుతూనే ఉండగా గురువారం కూడా ఆలయ గోపురం మీదుగా మరోసారి విమానం ఎగిరింది. ఆలయం మీదుగా విమానాలు ఎగరకుండా చూడాలంటూ టీటీడీ అధికారులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. తిరుమల నో ఫ్లై జోన్ కాదని ఎయిర్ ట్రాఫికింగ్ అధికారులు చెబుతున్నారు.*

**తిరుపతి బ్యూరో( ప్రశ్న న్యూస్)**

తిరుమలలో మరోసారి అపచారం జరిగింది. శ్రీవారి ఆలయంపై విమానం చక్కర్లు కొట్టింది. గురువారం ఉదయం 10 గంటల సమయంలో ఆలయపై ఓ విమానం తిరుగుతూ కెమరాలకి చిక్కింది. ఇటీవల కాలంలో ఆలయం పై అనేకమార్లు విమానాలు తిరుతున్నాయి. ఆలయం పై విమానాల ప్రయాణం చెయ్యడం ఆగమ శాస్త్ర సాంప్రదాయ విరుద్ధమని టీటీడీ చెబుతోంది.. నో ఫ్లైయింగ్ జోన్‌గా తిరుమల ప్రకటించాలని అనేకసార్లు టీటీడీ కోరింది. అయినా సరే కేంద్ర విమానయాన శాఖ స్పందించలేదు.. టీటీడీ తాజా ఘటనపై అధికారులను



సమాచారం కోరింది. గతంలో కూడా విమానాలు ఇలాగే ఆలయం మీదుగా చక్కర్లు కొట్టిన ఘటనలు చాలానే ఉన్నాయి. టీటీడీ కూడా పలుసందర్భాల్లో ఎయిర్‌పోర్టు అధికారుల్ని అలర్ట్ చేసింది. అయినా సరే ఆలయం మీదుగా విమానాలు తిరుగుతూనే ఉన్నాయి. దేశంలో రక్షణ పరంగా సమస్య ఉన్న వాటిని నో ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటిస్తారు. తిరుమలనూ ఆ జోన్ పరిధిలోకి తేవాలని ఎప్పటి నుంచో ప్రతిపాదనలు ఉన్నా కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టలేదు. తిరుమలపైనుంచి విమానాలు వెళ్లినప్పుడల్లా అధికారులు విమానయానశాఖ అధికారులకు ఫోన్ చేసి వాటి

........మిగతా 4లో



- అంకెల గారడీ తప్ప నిధుల మంజూరు ఏదీ...?
- ప్రతి స్కీము.. ఓ స్కామ్‌గా మారింది
- వైకాపా ప్రభుత్వం పై తేదేపా నాయకులు ఘాటు విమర్శలు..
- రాష్ట్ర బడ్జెట్‌పై ఘాటుగా స్పందించిన టీడీపీ

# ఇది మోసపూరిత.. దగాకోరు బడ్జెట్!

*వైసీపి ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ప్రతిస్కీమ్ ఓ స్కాముగా మారిందని గూడూరు పట్టణా తేదేపా అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంశంపై ఘాటుగా స్పందించారు.రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గనరాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడిలాగానే వుందని అందులో తెలిపారు. రూ. 13 వేలకోట్ల రెవెన్యూ లోటును రూ. 44 వేలకోట్లకు రూ. 3.5 వేలకోట్ల ద్రవ్యలోటును రూ. 60వేలకోట్లకు పెంచిన ఘనత బుగ్గనకే*

......మిగతా 4లో

ప్రజాప్రశ్న
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024

# జర్మనీ దేశంలో నర్సెస్ గా ఉద్యోగ అవకాశాలు



## గోడ పత్రికలు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి)- గాక్ - గో జర్మనీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎఎన్ మ్, జి ఎన్ మ్, బిఎస్‌సి, ఎమ్మెస్సీ నర్సింగ్ చదువుకున్నటువంటి వారికి జర్మనీ భాష ను నేర్పించి వారికి జర్మనీ దేశంలో నర్సెస్ గా అవకాశం కల్పిస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్, డా .జి. లక్ష్మీ తెలుపుతూ గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎ. డి. జ్యోతి, ప్రాజెక్ట్ డైరెక్టర్, డి ఆర్ డి ఎ, కన్వీనర్- డిస్ట్రిక్ట్ స్కిల్ కమిటి వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కొరకు అభ్యర్దులు 20-35 వయస్సు కలిగి జర్మన్ భాష నేర్చుకొనుటకు ఆసక్తి కలిగి, దిగువ తెలిపిన అర్హత ప్రమాణాలు కలిగి ఉండాలి అని పేర్కొన్నారు. అర్హత ప్రమాణాలు అభ్యర్థి జర్మనీలో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని, అభ్యర్థి తప్పనిసరిగా నర్సింగ్ గ్రాడ్యుయేట్ (బీఎస్సీ నర్సింగ్, ఎంఎస్సీ) లేదా పిఎన్ఎం, ఎఎన్ఎం చదివి ఉండాలని పేర్కొన్నారు. ఫైనల్ ఇయర్ చదువుతున్నటువంటి వాళ్ళు కూడా అర్హులు అని పేర్కొన్నారు. అభ్యర్థి వయస్సు 20 - 35 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. తిరుపతి లో నిర్వహించబడే ఏ1, ఏ2, బి1, బి2 స్థాయి వరకు జర్మన్ భాషా శిక్షణను జిఏసీ గో జర్మనీ, న్యూ బాలాజీ కాలనీ, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి నందు నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన వారు అవసరమైన పత్రాలు రెజ్యూమ్ %ం% ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్లు, చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, ఇతర ధృవీకరణ పత్రాలు తీసుకొని పైన తెలిపిన ట్రైనింగ్ సెంటర్ నందు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, ఆర్. లోకనాథం మాట్లాడుతూ మూడు నెలలు జర్మనీ భాష పై శిక్షణ, వసతినీ, ఇతర సదుపాయాలపై, గవర్నమెంట్ 50% భరిస్తుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు కింద తెలిపినా రిజిస్ట్రేషన్ లింక్ నందు తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యాక్ గో జర్మనీ ప్రతినిధి, దిలీప్ మాట్లాడుతూ, ఈ శిక్షణలో ఉతిర్ణత సాధించిన వారికి నెలకు 2లక్షల రూపాయల జీతంతో జర్మనీ దేశం నందు ఉద్యోగ అవకాశాలను దక్కించుకుంటారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ: 12-02-2024, రిజిస్ట్రేషన్ నమోదు లింక్: %షుషు.ఖజూంంంఎ.అఅ/స్త్రశీఎవ% ఆన్ లైన్ ప్రోగ్రాం రిజిస్ట్రేషన్ ఇతర వివరాలకు 9505353545 , 9988853335 నంబర్‌కు సంప్రదించవచ్చని తెలియజేశారు.

# నేషనల్ హైవే కి సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీ షా

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** జాతీయ రహదారుల కి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రవాణా, రహదారులు %ం% భవనాలు సెక్రటరీ ప్రద్యుమ్న అమరావతి నుండి నేటి గురువారం వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న జాతీయ రహదారులకోసం అవసరమయ్యే ప్రభుత్వ భూములు, డికేటి భూములు, పట్టా భూములు అవసరం మేరకు విస్తీర్ణాన్ని సేకరించాలని సూచించారు. కలెక్టర్ లు వారి జిల్లాలలో ఎన్ని నేషనల్ హైవే ప్రాజెక్టులు ఏర్పాటు అవుతున్నవి అనే అంశంపై దృష్టి పెట్టి భూ సేకరణ నోటిఫికేషన్ ఇవ్వడం మొదలుకొని, అవార్డ్స్ పాస్ చేయడం, కంపెన్సేషన్ అందివ్వడం, భూమిని పొసెషన్ వరకు అన్ని స్థాయిలలో క్యాపిటల్ 3ఏ, 3డీ, 3జీ మరియు చివరి స్టేజి వరకు త్వరితగతిన చర్యలు తీసుకుని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తిరుపతి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ మాట్లాడుతూ




జిల్లాలోని ఆరు నేషనల్ హైవేస్ ప్రాజెక్టులకు భూసేకరణ వివిధ స్టేజిలో ఉన్నదని, అవార్డ్ పాస్ చేయడం, కాంపెన్సేషన్ అందజేయడం తదితర అంశాలు వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ వర్చువల్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డి కే శుభం బన్సల్, సంబంధిత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడీనే : అజీజ్



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగర నియోజకవర్గం 51వ డివిజన్లోని కాపాడిపాలెం నందు నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూవైసిపి ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడీనేని, బుగ్గన బడ్జెట్ అంచనాలేమో కొండంత... ఖర్చులేమో పిసరంత అని అన్నారు13 వేల కోట్ల రెవిన్యూ లోటును 44 వేల కోట్లకు 35వేల కోట్ల ద్రవ్య ఓటును 60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదేనని ఎద్దేవా చేశారుపన్నుల బాదుడు తప్ప బడ్జెట్లో కొత్త అంశాలు ఏమీ లేవని, వైఎస్సార్సీపి హయాంలో అప్పులు రెట్టింపు అయ్యాయని 2019లో టిడిపి తీసుకున్న దానికంటే నాలుగు రెట్లు అధికంగా తీసుకున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ను అప్పులప్రదేశ్ గా ఏపీని మార్చిన జగన్ అండ్ కో దే నని అన్నారు. రాబోవు ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేసుకొని ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మీదూరి ప్రశాంత్ కుమార్, కమతం ప్రశాంత్ కుమార్, బాలా, కుమార్ మంగళం, జానా వాసు, ఎంబెటి సందేశ్, వాదనాల నరేష్, బండి ప్రవీణ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పేటలో 'యాత్రా -2' సినిమా సంబరాలు

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి రాజకీయ జీవితాన్ని ప్రతిబింబిస్తూ రూపుదిద్దుకున్న చిత్రం 'యాత్రా-2' ను ప్రజలంతా ఆదరించాలని నాయుడుపేట పట్టణ యువజన అధ్యక్షుడు పాలేటి నాగార్జున పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కిలివేటి ఆదేశాలతో నాయుడుపేటలో యాత్రా సినిమా విడుదల సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమాలో రాజశేఖర్ రెడ్డిని చూపించే కొన్ని సన్నివేశాలు పులకింపజేసాయని, భావోద్వేగాలు పండించాయని తెలిపారు. మహా నాయకుని అడుగుజాడల్లో నడుస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వదించి 175 శాసనసభ స్థానాలను అందించాలని పాలేటి నాగార్జున ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ యువత, జగనన్న అభిమానులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచవరం గ్రామస్తులకు వరిభూమిలో సాగు అవకాశం కల్పించాలి




**నాయుడు పేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట సిఐటియు కార్యాలయంలో సిపిఎం నాయకులు శివకవి ముకుంద మాట్లాడుతూ ఓజీలి మండలం మాచవరం గ్రామం లో ఎస్సీ ఎస్టీ బీసీలకు 60మందికి సాగు పట్టాలు దళితులకు ఇచ్చారు అప్పటినుండి వారు సాగు చేసుకుంటున్నారు ఇటీవల అధికారులు సాగు చేయడం లేదు అంటూ సాగు చేసుకున్న నిమ్మ చెట్లను పోలీస్ బందోబస్తుతో పెరికి వేశారు దళితుల వద్ద ఉన్న భూమిని తీసి పరిసరమకి ఇవ్వడానికి ఈ విధానాలు చేశారని వారికి మద్దతుగా 9 తేదీ ఉదయం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు గారు వారితో సిపిఎం నాయకులు ప్రజా సంఘ నాయకులు దళిత సంఘ నాయకులు వస్తున్నారని దళితులకు బీసీలకు వారి సాగు పట్టాలను శాశ్వత పట్టాలుగా చేసి వారికి సాగు అవకాశం కల్పించాలంటూ వారు అన్నారు

# పెండింగ్ అంశాలు వేగవంతం చేయండి



**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** నేషనల్ హైవే పెండింగ్ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ల తో గురువారం మధ్యాహ్నం విజయవాడ నుండి సమీక్ష నిర్వహించి దేశానిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, జేసి శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టరేట్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ జాతీయ రహదారుల యొక్క పెండింగ్ అంశాలు రెవెన్యూ, అటవీ తదితర సంబంధిత శాఖలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పిడి నేషనల్ హైవేస్ వెంకటేష్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024



## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సమాచార, బిసి సంక్షేమ శాఖ మంత్రి

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** తిరుమల తిరుపతి రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం రాత్రి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి చేరుకున్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, వెనుక బడిన తరగతుల శాఖా మంత్రి వర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణకి ఆలయ సూపరింటెండెంట్ వాణి, శేషగిరి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. మంత్రి ముందుగా తులాభారం మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఆలయ ధ్వజ స్తంభమునకు మొక్కి శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం పలకగా ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి ప్రసాదాలు అందించారు. అనంతరం మంత్రి తిరుమలకు బయలుదేరి వెళ్ళారు. అమ్మవారి దర్శనానికి ముందు రేణిగుంట విమానాశ్రయం నందు మంత్రికి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ రెడ్డి సాదర స్వాగతం పలికారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉపయుక్తంగా తిరుపతి నగర కేటగిరి మార్పు చేయండి

**▶▶ పార్లమెంట్ జీరో హావర్లో తిరుపతి ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి**

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్ ) :** ఈ మార్పుతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి అద్దె అలవెన్సు (హెచ్ఆర్ఎ) పెరుగే అవకాశం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తిరుపతి నగరం ఇటీవలి కాలంలో సాధించిన అద్భుతమైన అభివృద్ధి, ప్రగతి గూర్చి పార్లమెంటులో వివరిస్తూ నగర జనాభా 10 లక్షలకు మించి పెరుగుతూనే ఉందని ప్రస్తుతం తిరుపతి పట్టణం ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్ఆర్ఎ) పరంగా ప్రస్తుతం జడ్–కేటగిరీ నగరంగా ఉందని దానిని వై – కేటగిరీ నగరానికి మార్పు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ మార్పు వలన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అనేక ప్రయోజనాలను తెస్తుందని, ప్రత్యేకించి ఏర్పాటు చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నగరంలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్ఆర్ఎ)ని పెంచుతుందన్నారు. నగరాభివృద్ధికి అనుగుణంగా మారిన పరిస్థితుల నేపథ్యంలో నివాసితులు మరియు ప్రభుత్వ ఉద్యోగులు ప్రయోజనాలు పొందేలా చూడటం చాలా కీలకం. వర్గీకరణలో మార్పును సులభతరం చేయడానికి అవసరమైన విధానాలు మరియు మూల్యాంకనాలను ప్రారంభించవలసిందిగా గౌరవ సభ ద్వారా కేంద్ర మంత్రిని కోరారు.



# సమర్థవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలి : కలెక్టర్

మొదటిపేజీ తరువాయి : క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లు సరైన అవగాహన కలిగి ఉంటే కిందిస్థాయి ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సక్రమంగా అవగాహన కల్పించగలుగుతారని, లేకుంటే పూర్తిస్థాయిలో పోలింగ్ విధుల పట్ల అవగాహన కల్పించలేరన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ట్రైనర్లు పూర్తిగా పోలింగ్ విధులను అర్థం చేసుకుని కిందిస్థాయి సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలన్నారు. అందరూ కూడా భారత ఎన్నికల సంఘం అందించిన హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఎన్నిక కూడా కొత్తగానే ఉంటుందని భావించి పోలింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలన్నారు. అనంతరం ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, నుడావిసి బాపిరెడ్డి పోలింగ్ విధులు, ఈవీఎంల పనితీరు, వినియోగం, వివి ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్ల పరిశీలన, బ్యాలెట్ యూనిట్ లో అభ్యర్థుల పేర్లకు ఎదురుగా ఓటరు నొక్కే బ్లూ బటన్లు ముందస్తు పరిశీలన మొదలైన పోలింగ్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ప్రక్రియ ముగిసిన అనంతరం ఈవీఎంలు అప్పగించాల్సిన రిసెప్షన్ సెంటర్ వరకు చేపట్టాల్సిన ప్రతి అంశాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు సద్వినియోగం



చేసుకొని ఎటువంటి పొరపాట్లు జరగకుండా సజావుగా పోలింగ్ నిర్వహించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో లవన్న, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వికాస్, విద్యాధరి, మధులత, మలోల, శీనా నాయక్, ప్రేమ్ కుమార్, నోడల్ అధికారులు కన్నమ నాయుడు, సాంబశివారెడ్డి, చందర్, సుస్మిత, సదారావు, తిరుపతయ్య పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంపై విమానం చక్కర్లు..!

**మొదటిపేజీ తరువాయి :**

వివరాలు తెలుసుకోవాల్సిన పరిస్థితి ఉంది. నిఘా వర్గాల హెచ్చరికలతో తిరుమలలో ఆక్టోపస్ భద్రత సిబ్బందితో భద్రతను కల్పిస్తున్నారు. గగనతలంలో పర్యవేక్షణే ఇప్పుడు సవాలుగా మారింది. ఇటీవల కాలంలో విమానాలు ఆలయానికి అతి సమీపం నుంచే ప్రయాణించడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. అధికార యంత్రాంగం దృష్టిసారించి విమానాల రాకపోకలపై నిషేధం విధించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## బీజేవైఎం పట్టణ అధ్యక్షుడుగా శివశంకర్



**రాము –గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** భారతీయ జనతా పార్టీ యువమోర్చా పట్టణ అధ్యక్షుడిగా శివశంకర్ ని నియమిస్తూ గూడూరు మండల అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. శివ శంకర్ గతంలో ఏబీవీపీ నగర కార్యదర్శిగా పనిచేసి యువత రాజకీయాల్లోకి రావాలని ఉద్దేశంతో బీజేవైఎం లో చేరినట్టు శివశంకర్ తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చినందుకు బిజెపి పెద్దలకు బీజేవైఎం పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరి మనోజ్ కుమార్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి పెద్దలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి

**▶▶ జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి**

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** జిల్లాలో చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల కేటాయింపు, రీ సర్వే మొదలైన రెవెన్యూ అంశాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్. జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్ గా సమావేశమై చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీ, రీసర్వే, జగనన్న ఇళ్ల నిర్మాణాలు, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన తదితర అంశాల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ



చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాల్లో చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియపై కూడా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లోపాలను సరిచేసి పనులను వేగవంతం చేయాలన్నారు. అసైన్ భూములకు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలపై పొదుపు సంఘాల్లోని మహిళలకు రూ 35వేలు అదనపురణాన్ని మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని, మౌలిక వసతులు వెంటనే కల్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్, డ్వామా పిడీ వెంకట్రావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, డిఎంహెచ్వో పెంచలయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవల ప్రసాద్, హౌసింగ్ పీడీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024

# టెర్మినల్ కోసం ఐక్యపోరాటం !

- తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరిక
- అఖిల పక్షం నేతలు స్పష్టం
- టెర్మినల్ ను పునరుద్ధరించకపోతే ఉద్యమం ఉధృతం
- పోర్టు సీఈఓ జీజే రావుకు అఖిలపక్షం హెచ్చరిక
- డర్టీ కార్గోకు పోర్టును పరిమితం చేయడం దుర్మార్గం

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ కోసం ఐక్యపోరాటం కొనసాగిస్తామని, డర్టీ కార్గో కు పోర్టును పరిమితం చేయడం దుర్మార్గమని దీని కోసం తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరిస్తూ అఖిలపక్షం నేతలు స్పష్టం చేశారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నేతృత్వంలో పోర్టు సీఈఓతో బీజేపీ, జనసేన, కాంగ్రెస్, సీపీఐ, ఉద్యోగ సంఘాల నాయకులు గురువారం భేటీ అయ్యారు. కంటైనర్ టెర్మినల్ తరలింపుపై అఖిలపక్ష నేతల ప్రశ్నలకు నీళ్లు నమిలి జీజేరావు సమాధానం దాట వేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి ఎమ్మెల్యేగా, మంత్రిగా వ్యవహరిస్తున్న ఆకురౌడీ పోర్టు రోడ్డులో టోలుగేటు తెరిచి దండకాలు మొదలుపెట్టాడని ఆయన ధ్వజమెత్తారు. అది సాకుగా చూపి కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడుకు తరలించడం సరికాదన్నారు. టెర్మినల్ తరలింపుపై పోర్టు సీఈఓ జీజే రావును ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా నీళ్లు నములుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. వెజల్స్ కు సంబంధించి ఫిబ్రవరి నెల షెడ్యూల్ ఇవ్వమంటే వారి నుంచి సమాధానం లేదని ఆయన అన్నారు. కృష్ణపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమల కోసం 16 వేల ఎకరాలతో సెజ్ లు ఏర్పాటు చేశారని, అవన్నీ ఈ రోజు మూలనపెట్టి, భూములిచ్చిన రైతుల త్యాగాలకు ఫలితం లేకుండా చేసేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరూ బాగుపడుతారని భూములిస్తే దుమ్ము, ధూళితో కూడిన బల్క్ కార్గోతో ముంచేయడంతో పాటు 10 వేల మంది ఉపాధి తీసేశారని ధ్వజమెత్తారు. 2014-19 మధ్యకాలంలో అధికార పార్టీ నేతలుగా ఏ రోజూ పోర్టులోకి అడుగుపెట్టలేదని ఆయన పేర్కొన్నారు. 2019-24 మధ్యకాలంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడిగానూ పోర్టులోకి రాలేదని ఆయన అన్నారు. కృష్ణపట్నం పోర్టు పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా ఇక్కడికి వచ్చామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే 12వ ధనవంతుడైన అదానీ సర్వేపల్లి ఆకురౌడీకి భయపడి కంటైనర్ టెర్మినల్ ను మరోచోటుకు తరలించేయడం అన్యాయమని అన్నారు. కంటైనర్ యార్డు మాత్రం ఐరన్ ఓర్ ను డంప్ చేస్తున్నారని, తమిళనాడు ప్రజలు తిరస్కరించిన డర్టీ కార్గోకు పోర్టును పరిమితం చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఈ అన్యాయాన్ని సహించబోమని, కంటైనర్ టెర్మినల్ కోసం తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఎంతో చరిత్ర కలిగిన కృష్ణపట్నం పోర్టు తరలింపును ఆపే దమ్ము ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేకుండా పోయిందన్నారు. అమర్ రాజానూ తరిమేశారని, పోర్టునూ పంపించేశారు. కియాను పంపించేస్తారని ధ్వజమెత్తారు. సీఎం, మంత్రులు మాత్రం ఇక్కడ దోచుకుంటూ సంతోషంగా ఉంటారని ఆయన ధ్వజమెత్తారు. రాజకీయ వైరుధ్యాలను పక్కన పెట్టి కృష్ణపట్నం పోర్టును కాపాడుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కోస్తా, రాయలసీమ జిల్లాలతో పాటు కర్ణాటకకు సంబంధించిన కంటైనర్ల ట్రాన్స్ పోర్టు కృష్ణపట్నం పోర్టు ద్వారా జరిగేదన్నారు. కృష్ణపట్నం పోర్టు ప్రైవేటుది కాదని, ప్రభుత్వ రంగంలోని ఈ పోర్టును లీజకు మాత్రమే ఇచ్చి వున్నారని ఆయన పేర్కొన్నారు. దేశంలో 9 పోర్టులు కలిగివున్న అదానీ సంస్థ కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడులోని తమ సొంత పోర్టులకు మార్చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. కంటైనర్ టెర్మినల్ తరలింపుతో దీర్ఘకాలిక నష్టాలను ఎదుర్కోబోతున్నామని, పైకి టెర్మినల్ ను తరలించబోమని చెబుతున్నప్పటికీ కార్యకలపాలు మొత్తం ఇప్పటికే నిలిపేశారని, కృష్టపట్నం పోర్టును నిర్వీర్యం చేసే కుట్రపై ఐక్య పోరాటం కొనసాగిసామని హెచ్చరించారు. డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ 1996లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా, నారా చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో నాట్కో కంపెనీ పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సోనియాగాంధీ ఆశీస్సులతో రాజశేఖర్ రెడ్డి హయాంలో పోర్టును అద్భుతంగా తీర్చిదిద్దారని ఆయన పేర్కొన్నారు. లక్షల కోట్ల టర్నోవర్ తో వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న పోర్టును ఇప్పుడు నిర్వీర్యం చేయడం దుర్మార్గపు చర్య అని ఆయన ధ్వజమెత్తారు. నవయుగ కంపెనీ ఎంతో కష్టపడి ఓ రూపుకు తెచ్చిన పోర్టును అదానీ కంపెనీ బలవంతంగా లాగేసుకుందన్నారు. ఇప్పుడు పదివేల మందికి ఉపాధి ఇస్తున్న కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడుకు తరలించేశారని ఆయన ధ్వజమెత్తారు. ఇదేంటని ప్రశ్నిస్తే సీఈఓ జీజే రావు సమాధానం చెప్పలేక దాటవేత వైఖరితో ఉన్నారని,



ఉపాధి అవకాశాలు లేకుండా చేయడంతో పాటు ఈ ప్రాంతాన్ని కాలుష్యబరితం చేస్తున్నఅదానీ లాంటి సంస్థలకు ఐక్యంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు నుంచి కంటైనర్ టెర్మినల్ తరలింపు అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ఆయన పేర్కొన్నారు. మేము ఏ అంశం లేవనెత్తినా పోర్టు సీఈఓ జీజేరావు దాటవేత ధోరణిలో ఉన్నారని ఆయన ధ్వజమెత్తారు. పోర్టు అభివద్ధికి తాము కట్టుబడివున్నా కంటైనర్ వెజల్స్ ఇక్కడికి రావడం లేదని ఆయన చెప్పుకొస్తున్నారని, 10 నుంచి 15 రోజుల్లో కంటైనర్ టెర్మినల్ కు పూర్వవైభవం వచ్చేలా కార్యకలాపాలు చేపట్టకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎ.ఐ.టి.యు.సి జిల్లా కార్యదర్శి పెనుమల్లి రవిశంకర్ మాట్లాడుతూ కంటైనర్ పోర్టు తరలింపు అంశంపై తెలుగువారందరూ సిగ్గుపడే విధంగా జీజేరావు డిప్లమాటిక్ గా సమాధానం చెబుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. కంటైనర్ టెర్మినల్ ను కొనసాగించే విషయంలో ఆయన మాటలు నమ్మశక్యంగా లేవని ఆయన అన్నారు. ధుమ్ము, ధూళి వెదజల్లే డర్టీ కార్గోను కృష్ణపట్నం పోర్టుకు పరిమితం చేసి వేలాది మందికి ఉపాధి ఇచ్చే కంటైనర్ టెర్మినల్ ను తరలించేయడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. కృష్ణపట్నం పోర్టు పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటంలో ముందుకు సాగుతామని హెచ్చరించారు. జనసేన సర్వేపల్లి ఇంచార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ కంటైనర్ టెర్మినల్ ను తన్నితరిమేసి పది వేల మంది పొట్టగొడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. కృష్ణపట్నం పోర్టు నుంచి కంటైనర్ టెర్మినల్ తరలించబోమని రాతపూర్వకంగా తెలపాలని పట్టుబట్టామని, పోర్టు నిర్వాహకులు మొండి వైఖరి వీడకపోతే ఉపాధి కోల్పోయిన వారితో కలిసి ఆమరణదీక్షకు కూర్చునేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి బోమ్మి సురేంద్ర,మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రాంమోహన్ రెడ్డి, జన్ని రమణయ్య, శ్రీధర్ రెడ్డి, నాయకులు కొదండయ్య, ఏడుకొండలు, ముని రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు తహసీల్దార్ గా కరుణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**రాము -గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు తహసీల్దారుగా కరుణ్ కుమార్ బాధితులు స్వీకరించారు.ముందుగా గూడూరు మండలంలోని విఆర్వోలు, మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది గూడూరు ఎమ్మార్వో కి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.కరుణ్ కుమార్ మాట్లాడుతూ, పల్నాడు జిల్లా దాచేపల్లి మండల రెవెన్యూ అధికారిగా పనిచేస్తూ ఎన్నికల నిర్వహణ బదిలీలలో భాగంగా గూడూరు ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది అన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు, గూడూరు మండల పరిధిలో, పోలింగ్ కేంద్రాలు, వాటి నిర్వహణ అక్కడ ఓటర్లకు కావలసిన వసతులనుఏర్పాటు చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలలో గాలి వెలుతురు వచ్చే విధంగా చూస్తామని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలకు దగ్గరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఓటర్లకు భద్రత కల్పిస్తామని తెలియజేశారు. ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గూడూరు మండలంలోని ఓటర్లకు తెలియజేశారు. బూత్ లెవెల్ అధికారులను



ఉద్దేశించి మాట్లాడుతూ, ఓటర్ లిస్ట్ లో ఎటువంటి తప్పులు లేకుండా, మరణించిన వారి పేర్లను తొలగించి, డబుల్ ఎంట్రీలు లేకుండా చూడాలని సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా గూడూరు మండలంలో రెవిన్యూ సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు. ఓటు హక్కు అనేదిమనిషికి ఆయుధం లాంటిదని, కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు నియోగించుకోవాలని గూడూరు తహసిల్దార్ కరుణ్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు శివకుమార్, రాధాకృష్ణయ్య, వెంకటేశ్వర్లు రాజు, హనుమంతయ్య, పుల్లయ్య, చెంచయ్య, రాజేష్,రమణయ్య, వెంకటరమణయ్య, కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## పేద మహిళలకు ఆర్థిక చేయూత

**వాకాడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి మధు కిరణ్ రెడ్డి వారి సోదరి లావణ్య ల దాతృత్వంతో గుంటూరు జిల్లా కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో అగ్నిహొత్రం సువర్ణ లక్ష్మికి ఫలసరుకులు, బియ్యం, కూరగాయలు,రొక్కం మొత్తం 30 వేల రూపాయలను సంస్థ ప్రతినిధి,తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు అందజేశారు. ఈ సందర్భంగా దీవి అనంతబాబు మాట్లాడుతూ వాహన ప్రమాదంలో ఇంటి యజమానిని కోల్పోయి ప్రమాదం వలన శస్త్ర చికిత్సల కారణంగా మంచానికి పరిమితమై విశ్రాంతి తీసుకోవలసిన పరిస్థితుల కారణంగా సువర్ణ లక్ష్మికి గతంలో సంస్థ తరపున 30 వేల రూపాయలు అందజేయడం జరిగిందని, రెండవ విడత 30 వేల రూపాయలు



ఈరోజు అందజేసినట్లు తెలియజేశారు. దాతలకు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు డాక్టర్ దీవి శ్రీనివాస్, డాక్టర్ మురళీకృష్ణ, నారాయణం కోదండ సత్య శ్రీనివాసాచార్యులు, వేంకట రంగ రాజ్యలక్ష్మి , పరిమళ, అర్చక సమాఖ్య సత్తెనపల్లి మండల కన్వీనర్ వేదాంతం శ్రీకాంత్, విఖనస మండలి సహాయ కార్యదర్శి వేదాంతం ధన్వంతరి, పరాశరం భరద్వాజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024

# చట్ట వ్యతిరేక చర్యలపై ఎస్సై ఉక్కుపాదం



**రాము -ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** చట్ట వ్యతిరేక చర్యలపై ఉక్కుపాదం మోపుతామని ఎస్ఐ రవిబాబు హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న సుమారు 12మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేశామన్నారు. ముఖ్యంగా మద్యం షాపుల సమీపంలో రోడ్లపైన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్నారన్నారు. ఆయా ప్రదేశాలపై నిఘా ఉంచామన్నారు.

# టిడిపి తోనే అభివృద్ధి సాధ్యం

**మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశం సంధ్యారాణి**





**రాము– గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సతీమణి పాశం సంధ్యారాణి అన్నారు. గురువారం బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంల బాగంగా .గూడూరు పట్టణం 4వ వార్డు దుర్జెటి నగర్ నందు స్థానిక నాయకులు పచ్చవ నరసింహ నాయుడు,తక్కిళ్ల పాటి చంద్ర మౌళి,మైనంపాటి మోహన్,పచ్చవ శ్రీధర్, యాల్ల రమేష్ నాయుడు,యాల్ల రత్నం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా. అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈమ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను ప్రతి సంవత్సరం మొదటి నెల జాబ్ క్యాలండర్ విడుదల చేస్తానని మోసపు మాటలు, నవరత్నాల పేరుతో అందరిని మోసం చేసిందని తెలుపుతూ.రాష్ట్రం మరల తిరిగి అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని,రేపు చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బిల్లు చెంచురామయ్య,దువ్వూరు రవీంద్ర రెడ్డి,యదనపర్తి జనార్ధన్ రెడ్డి,గాయం రమణయ్య,అలిహుస్సేన్, గురవయ్య,అమరయ్య నాయుడు,ఆరవ శ్రీనివాసులు, అల్లం వెంకట సాయి,మహిళలు గుండాల లీలావతి , కోడి పర్తి కల్పన,సుధ,లక్ష్మీ,రేవతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇది మోసపూరిత దగాకోరు బడ్జెట్!

***మొదటీపేజీ తరువాయి :* దక్కుతుందన్నారు. పన్నుల బాధుడు తప్పా బడ్జెట్లో కొత్తఅంశాలు ఏమిలేవని, 8 లక్షలకోట్లని తెలుస్తోందన్నారు. వైఎస్ఆర్ సిపి హయాంలో రాష్ట్రంలో అప్పుడు రెట్టింపు అయ్యాయని, అప్పుల ఆంధ్రప్రదేశ్ గా ఏపినిమార్చిన ఘనత జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. వైకాపా హెచ్ డిప్రభుత్వ హయాంలో ధరలపెంపు, 74. పనులభారం ప్రజలపై మోపిందనే రిజిస్ట్రేషన్ మరియు విధ్యుత్చార్జీలను భారీగా పెంచిన విషయాన్ని గుర్తుచేశామన్నారు. అయితే మద్యం మీదవచ్చే డబ్బుతో జగన్సర్కార్ నడుస్తుందని, నాసికరం మధ్యంతో వేలమందిని ఈప్రభుత్వం పొట్టనపెట్టుకుందన్నారు.**



**రాము -గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** జగన్ ప్రభుత్వ బడ్జెట్ మోసపూరిత బడ్జెట్ అని, ప్రజలను మభ్యపెట్టి దగాచేసే బడ్జెట్ అని గూడూరు తేదేపా నాయకులు ఘాటుగా విమర్శించారు ఈ మేరకు గురువారం తెలుగుదేశం పార్టీకార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసే బడ్జెట్ సంపద సృష్టించలేని బడ్జెట్ అన్నారు. జగన్ ప్రభుత్వంకు ఇదే చివరి బడ్జెట్ అని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో వచ్చిన ప్రతీ స్కీమ్ ఓ స్కామే అని విమర్శించారు. బడ్జెట్ అంతా అంకెల గారడే తప్ప అభిశించిన మేరకు వివిధ అంశాలకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదన్నారు.వేల కోట్ల రెవెన్యూ లోటును.. రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గన రాజేంద్ర దే..పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవు,ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లు, మద్యం బాండ్లు - రూ. 16,000 కోట్లు, కార్పొరేషన్ హామీలు - రూ. 1,10,603 కోట్లు, కార్పొరేషన్ తనఖాలు - రూ. 94,928 కోట్లుడిస్కమ్ బకాయిలు - రూ.27,284 కోట్లు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు - 95,400 కోట్లు, వైకాపా హయాంలో రెట్టింపు అయిన ఏపీ అప్పులు.2019లో టీడీపీ తీసుకున్న దానికంటే 4 రెట్ల అప్పు అప్పులాధ్రప్రదేశ్ గా ఏపీని మార్చిన జగన్ అండ్ కోవిద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో రూ. వెయ్యి కోట్ల అవినీతి, నాడు నేడు పేరుతో స్కూల్స్ కు రంగులు వేసి రూ.3 వేల కోట్ల అవినీతిజగన్ అన్న విద్యా దీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధింపు, మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తోంది.నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్న జగస్ సర్కార్, ఆరోగ్య శ్రీకి బడ్జెట్ లో నిధులు అంతంత మాత్రమే.తల్లి బిడ్డా ఎక్స్ప్రెస్ రద్దు చేసిన సైకో సర్కార్, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు, 35 లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్ లో మొండిచేయి,రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్య తగ్గింపు,సున్నా వడ్డీ పంట రుణాలను 5 లక్షల నుంచి 3 లక్షలకు కుదింపు, ఆక్వా రంగాన్ని అథోపాతాళానికి తొక్కిన బుగ్గన, యూనిట్ విద్యుత్ పై రూ.2 వడ్డన.పేరుకే బీసీ సంక్షేమం... సబ్ ప్లాస్ నిధులు రూ.75 వేల కోట్ల దారి మళ్ళింపు, 30 పథకాలు రద్దు చేసారు.

వైఎస్ఆర్సిపి హయాంలో రాష్ట్రంలో అప్పుడు రెట్టింపు అయ్యాయని, అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా ఏపీని మార్చిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ధరల పెంపు, పన్నుల భారం ప్రజలపై మోపిందని రిజిస్ట్రేషన్ మరియు విద్యుత్ చార్జీలను బాగా పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. మధ్యల మీద వచ్చే డబ్బుతో జగన్ సర్కారు రుస్తోందని నాసిరకం మద్యంతో వేల మందిని ఈ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని ఘాటుగా విమర్శించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,పట్టణ అద్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య,పార్లమెంట్ క్రిస్టియన్ అద్యక్షులు తాతపూడి ఇస్రాయెల్ కుమార్, పట్టణ ప్రాధాన్ కార్యదర్శి నిమ్మకాయల నరసింహులు , శ్రీనివాసులు, రావుల శివ ప్రసాద్ గౌడ్, సద్దాం హుస్సేన్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించి ఏర్పాటవుతున్న లేఅవుట్

- **యదేచ్ఛగా అర్ధరాత్రి అక్రమ గ్రావెల్ తరలింపు ...!**
- **పంట కాలువ, ప్రభుత్వ భూమి దురాక్రమణ ...!**
- **అధికార పార్టీకి అధికార యంత్రాంగం దాసోహం**



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు మండలం చెన్నూరు సమీపంలోని కట్టాలమ్మ గుడి వద్ద ఏర్పాటవుతున్న లే అవుట్ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీ నేతకు చెందిన ఈ లే అవుట్ చదును చేసేందుకు సమీప ప్రాంతాలలోని ప్రభుత్వ భూముల నుంచి అర్ధరాత్రి యదేచ్చగా గ్రావెల్ త్రవ్వకాలు జరిపి తరలిస్తున్నారు.వివిధ శాఖల అధికారుల కళ్ళు గప్పి అర్ధరాత్రులు గత మూడు రోజులుగా టిప్పర్ లతో గ్రావెల్ ను లే అవుట్ కు తోలుతున్నారు. ఇటీవల భారీ వర్షాలు కురిసిన సమయం లో చెన్నూరు లోని పలువురు రైతులకు చెందిన వ్యవసాయ భూములు నీట మునిగాయి.పండ్ల తోటలకు కూడా నష్టం వాటిల్లింది. చెన్నూరు కు వరద తాకిడికి ఈ లే అవుట్ లోని ప్రభుత్వ పంట కాలువ ను పూడ్చి వేయడమే ప్రధాన కారణం గా పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.లే అవుట్ లోని పంట కాలువ, ప్రభుత్వ భూమిని లే అవుట్ యాజమాన్యం ఆక్రమించి పూడ్చివేసినట్లు తెలిసింది.ఈ కారణం గా లేఅవుట్ కు అతి సమీపంలోనే ఉన్న గ్రామ సచివాలయం,స్మశాన వాటిక కూడా ముంపు కు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్నట్లు చెన్నూరు వాసులు చెబుతున్నారు.ఇవన్నీ పట్టించుకోకుండానే అధికార పార్టీ నాయకుడిగా ఉన్న లే అవుట్ యజమాని తన సిబ్బంది తో గత మూడు రోజులు గా లే అవుట్ ను అందులోని పంట కాలువ, ప్రభుత్వభూమిని గ్రావెల్ చేసి ఎత్తు చేస్తున్నారు. స్థానికులు ఇదే విషయమై అడిగినా మట్టి తోలకాలకు మైన్ లు నుంచి పర్మిట్ లు వున్నాయని,సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయని చెబుతున్నట్లు తెలిసింది.అవన్నీ అధికారులు చూసుకుంటారని వారెవరూ ఇక్కడికి రాలేదంటే తమదంతా సక్రమమే అనుకోవాలని చెప్పుకుంటున్నారు. అనుమతులు ఉంటే అర్ధరాత్రి తోలకాలు, ప్రభుత్వ భూములు, పంట కాలువ పూడిక పనులు ఎందుకు చేస్తున్నారని గ్రామస్థులు కొందరు ప్రశ్నిస్తున్నారు.ఈ లే అవుట్ పై వ్యక్తం అవుతున్న ఆరోపణలు విషయం లో రెవెన్యూ శాఖ వారు స్పందించాల్సి వుంది.అర్ధరాత్రి అక్రమ గ్రావెల్ తోలకాలపై మైనింగ్, పోలీస్, రెవెన్యూ యంత్రాంగం దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.ఇప్పటి వరకూ ఆయా శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ఈ లే అవుట్ యజమాని గా ఉన్న వైకాపా నేత పై చిల్లకూరులో సిలికా మైనింగ్, పొదలకూరులో మైనింగ్ లావాదేవీలపై ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షం నుంచి బలమైన ఆరోపణలు వున్నాయి.పొదలకూరులో ఆందోళనలు కూడా జరిగిన విషయం విధితమే.